మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి

- స్వేచ్ఛాయుత ఎన్నికలకు సమిష్టిగా కృషి చేయాలి
- ఈవీఎంల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి
- అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్, హాజరైన సెక్టోరల్ అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించేలా సెక్టోరియల్ అధికారులు,ఎన్నికల యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్‌కుమార్ సూచించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల సెక్టోరియల్ అధికారులతో ఆయన ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి పది నుంచి 12 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టోరియల్ అధికారి పూర్తి బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. సెక్టోరియల్ అధికారులు పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ తదితర పూర్తి సమాచారంతో ఉండాలని కోరారు. పోలింగ్ స్టేషన్ 200 మీటర్ల లోపు ఎవరిని అనుమతించకూడదని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా పదర, అమ్రాబాద్, చిన్నంబావి, పానగల్ మండలాల పరిధిలో పనిచేసే సెక్టోరియల్ అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికలకు అభూయిత్యం కల్పించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించకూడదన్నారు. సెక్టర్ అధికారుల పరిధిలో ఈవీఎంల అదనపు ఈవీఎంలను అత్యంత జాగ్రత్తగా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్, నియోజకవర్గ నెంబరు సూచిస్తూ పెయింటింగ్ వేశామని, ఎక్కడైన పెండింగ్ ఉంటే త్వరగా పూర్తి చేయా లని కోరారు. పోలింగ్ రోజున చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈవీఎంలు, ఈవీఎంలకు సిలింగ్ వేయడం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సామగ్రి పంపిణీ, మాక్‌పోల్, మాక్‌పోల్ సర్టిఫికేట్ జారీపై అవగాహన పెంచుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతా రామారావు, శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, ఎల్‌డీయం కౌశిల్‌కిశోర్ పాండే, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, డీటీ బాలరాజు తదితరులు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్‌మిశ్ర**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 15 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్ కుమార్‌మిశ్ర బుధవారం రాత్రి ధర్మాపూర్ సమీపంలో ఉన్న జయప్రకాష్ నారాయణ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకై అందుబాటులో ఉన్న గదులు, అభ్యర్థులు వారి ఏజెంట్లు ఓట్ల లెక్కింపు కేంద్రానికి విధులు నిర్వహించేందుకు వచ్చే అధికారులు, సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వచ్చేందుకు దారులు తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్‌తో చర్చించారు. పోలీసు పరిశీలకురాలు ఇళక్కియా కరుణాగరన్ అడిషనల్ ఎస్పీ రాములు, డిఆర్‌ఓ కెవివి రవికుమార్, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడి కిషన్‌రావు తదితరులు ఉన్నారు.


ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

# అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు సిబ్బంది సంసిద్ధం కావాలి

**- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు**


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 ప్రభాతవార్త:** డిసెంబర్ 3న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌ను పకడ్బందిగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని అదనపు కలెక్టర్ కే.సీతా రామారావు పేర్కొన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌సమావేశ మందిరంలో ఈ నెల 30న జరగనున్న సాధారణ శాసనసభ పోలింగ్‌కు సంబంధించి, డిసెంబర్ 03న నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో 3 నియోజకవర్గాల కౌంటింగ్ నిర్వహణలో భాగంగా కౌంటింట్ విధులు నిర్వహించే కౌంటింగ్, సహాయ కౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు మొదటి సారి శిక్షణ తరగతులు నిర్వహించి కౌంటింగ్ నిర్వహణపై సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్,కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి డిసెంబర్ 3న వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణకు విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది నిష్పక్ష పాతంగా కౌటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల నియ మావళిపై రూపొందించిన మాన్యువల్‌పై పూర్తి అవగాహనను ఏర్పరుచుకొని పకడ్బందిగా ఎన్నికల కౌంటింగ్ జరుపాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైన ఉం టుందన్నారు. బ్యాంక్ సిబ్బంది మాత్రమే మైక్రో అబ్జర్వర్లుగా వ్యవహరిస్తారన్నారు. మాస్టర్ ట్రైనర్ బాలరాజు మాట్లాడుతూ అసెంబ్లీ ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించికేటాయించిన కౌటింగ్ సిబ్బంది, అధికారులు కౌంటింగ్ మాన్యువల్‌లోని ప్రతి అంశంపై అవగాహన అవసరమని తెలుపుతూ సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ తరగతుల అనంతరం కౌంటింగ్ సూపర్‌వైజర్స్ సహాయ సూపర్‌వైజర్లకు ప్రాక్టికల్‌గా దమ్మి కౌంటింగ్ ప్రక్రియను కౌంటింగ్ పర్స నల్స్‌చే చేయించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన ఇనకల శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిశీలన



**కొత్తకోట,నవంబర్ 15,ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు సరిచూసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఎస్ ఐలను ఆదేశించారు.బుధవారం ఉదయం ఘనపూర్,పెద్దమందడి కొత్తకోట మండ లాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించినారు.నవంబర్ 30న జరిగే వనపర్తి అసెంబ్లీ పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరగడానికి చేపట్టాల్సిన చర్యల పై దిశా నిర్దేశ్యం చేశారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అవ సరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలని సంబంధిత సిఐ ని, ఎస్ఐలను ఎస్పీ ఆదేశించారు.తాగు నీరు,విద్యుత్తు,మరుగుదొడ్లు,ఫర్నిచర్ వంటి సౌకర్యాలతో పాటు సి.సి కెమెరాలు అమర్చడానికి అనువైన ప్రదేశం,దాని భద్రత వంటి అంశాలు చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ శ్రీని వాసరెడ్డి ఘనపూర్ ఎస్సై శ్రీహరి పెద్దమండడిఎస్సై హరిప్రసాద్ కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రశేఖర్‌రావు గుండాయిజంతో పరిపాలన చేద్దామనుకుంటున్నారా?!

- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గురునాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గురునాథ్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు15 ప్రభాతవార్త:** కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గుండాయిజం చేసి మూడోసారి అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి చూస్తున్నట్లు కనిపిస్తుందని, ప్రజల ఆమోదంతో ఎవరు గెలిచినా పరిపాలన చేయాలే కాని హైదరాబాద్ నుంచి డబ్బు సంచులతో కొడంగల్‌కు గుండాలను పంపి ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గెలవాలనుకుంటే మేము చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రిని ఘాటుగా విమర్శించారు. నిన్న రాత్రి హైదరాబాద్‌కు చెందిన డా. ఎ.ఎస్ రావు డివిజన్ కార్పోరేటర్ శిరీష భర్త సోమశేఖర్‌రెడ్డి డబ్బు సంచులతో అనేక వాహనాలతో కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట గ్రామానికి వచ్చి అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడిచేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలలో ప్రజల ఆమోదంతో ఎన్నికై పరిపాలన చేయాలే కాని ఈ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వారి తనయుడు తారక రామారావు, అల్లుడు హరీష్‌రావులు రెచ్చగొట్టే మాటలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఇది ముఖ్యమంత్రికి మంచి పద్ధతి కాదని నేను ఒక సీనియర్ మాజీ శాసనసభ్యుడిగా ఆయనకు సలహా ఇస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలిచిన వారు ప్రజాస్వామ్యంగా పరిపాలన చేయాలే కాని కొడంగల్ నియోజకవర్గంలో అప్రజాస్వామికంగా డబ్బు సంచులతో ఇక్కడి ప్రజలను మభ్యపెట్టి ప్రశ్నించే నాయకుడైన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు కుట్రలు పన్నారని విమర్శించారు. ఇకనైనా ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులు పద్ధతి మార్చుకోవాలని లేకుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలు తమ సత్తా ఏమిటో ఈ ముఖ్యమంత్రికి చూపిస్తారని విమర్శించారు. ముఖ్యమంత్రి బయట నుంచి గుండాలను పంపిస్తే మరి మేము లోకల్‌లో ఉండే మేము తలచుకుంటే మీ గుండాల సంగతి ఏంటో తెలుసుకోవాలని అన్నారు. ఏదేమైనా ప్రజాస్వామ్యంలో పద్ధతి ప్రకారం నడుచుకుని ప్రజల ఆమోదంతో ఎవరు గెలిచినా మాకు సమ్మతం కాని ఇలాంటి గుండాలను కొడంగల్‌కు పంపిస్తే తగిన రీతిలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రఘువర్ధనరెడ్డి, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్లయాదగిరి పటేల్, బెజ్జురాములు, హరి, కోస్గి మాజీ సర్పంచ్ నాగులపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## 10 లక్షల మద్యం సీజ్

### జడ్చర్ల డిటిసికి తరలించిన సేల్స్‌టాక్స్ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 15 ప్రభాతవార్త:** జడ్చర్ల పరిధిలో అక్రమంగా డిసిఎంలో తరలిస్తున్న మద్యాన్ని అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జడ్చర్ల పరిధిలో డిసిఎంలో రూపాయలు 10 లక్షల విలువ చేసే మద్యాన్ని తరలిస్తుండగా రాష్ట్ర సేల్స్ టాక్స్ కమిషనర్ తనిఖీలో భాగంగా డిసిఎంను పరిశీలించగా ఎలాంటి పత్రాలు లేకుండా మధ్యాహ్నం తరలిస్తుండడంతో పట్టుకున్నారు. వెంటనే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డిసిఎం వాహనాన్ని జడ్చర్ల సమీపంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఇదిలా ఉండగా మద్యం పెద్ద ఎత్తున పట్టుపడడంతో అది ఏ పార్టీ నాయకులకు చెందినది అనే కోణంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనా ఎన్నికల వేళ ఇంత పెద్ద ఎత్తున మద్యం పట్టు పడడంతో జడ్చర్లలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు ప్రతి ఓటరుకు చేరాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 15,ప్రభాతవార్త:** ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు నిర్దేశించిన సమయంలో ప్రతి ఓటరుకు చేరాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.బుధవారం వనపర్తి ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల నామకరణం, లోకేషన్ మార్పులకు సంబంధించి వాటిపై ఆయన సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలోని పోలింగ్ స్టేషన్ల నామకరణం లోకేషన్ల మార్పుకు సంబంధించి సీఈవో హైదరాబాద్‌కు ప్రతిపాదనను పంపుటకుగాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చిస్తూ తగుసలహాలు సూచనలు కోరారు. వనపర్తి జిల్లా యందు 6 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పుపై చర్చించారు.అందులో శ్రీరంగాపురం మండలం కంబలాపురం గ్రామంలో పోలింగ్ స్టేషన్ నెంబర్ 238ని ఎమ్‌పియుపిఎస్ కమలాపూర్ స్కూల్ పక్క భవనంనాకు మార్చుటకు,గోపాల్పేట మండలంలో ఆరు పోలింగ్ కేంద్రాలు ఉన్నందున ఎక్కువ జన సంఖ్య ఉన్నందున ఇబ్బంది కలగకుండా మరో రెండు పోలింగ్ స్టేషన్లోనూ పిఎస్ నెంబర్ 265 ను జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ నార్త్ సైడ్ కు,పిఎస్ నెంబర్ 266ని జడ్పిహెచ్ఎస్ వెస్ట్ సైడ్‌లో మార్చుట, ఏదుల, గ్రామం గోపాల్పేట మండలం పిఎస్ నెంబర్ 284,285 లను అందులో 284 లో జడ్పిహెచ్ఎస్ నార్త్ సైడ్‌లోకి,అదేవిధంగా 285 ను జడ్పీహెచ్ఎస్ ఏదులకు మార్చుటకు,వనపర్తి జిల్లా పరిధి లోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పోలింగ్ స్టేషన్ 188 ని అంగన్వాడీ స్కూల్ 2 బిల్డింగ్కు మార్చేటకు రాజకీయ పార్టీ ప్రతినిధులందరూ ఏకాభిప్రాయంతో అంగీకరించారని తెలిపారు.వనపర్తి జిల్లా పరిధిలోని 24 పోలింగ్ కేంద్రాల నామకరణాలలో మార్పులు చేయుటకు చర్చించినారు.అందులో దేవరకద్ర నియోజకవర్గం నుండి 2పోలింగ్ కేంద్రాల నామకరణాల మార్పు చేయు టకు, మక్తల్ నియోజకవర్గం నుండి 2పోలింగ్ కేంద్రాల నామ కరణాల చేయుటకు,కొల్లాపూర్ నియోజకవర్గం నుండి 3 పోలింగ్ కేంద్రాల నామకరణాల మార్పు చేయుటకు,వనపర్తి నియోజక వర్గంలోని 17 పోలింగ్ కేంద్రాల నామకరణాల మార్పులకు ఏకాభి ప్రాయంతో అంగీకరించినట్లు తెలిపారు.జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు నిర్దేశించిన సమయంలో ప్రతి ఓటర్ ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లను చేశామనిజిల్లా కలెక్టర్ సూచించారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల్లో ఓటర్‌కు సంబంధించిన సమాచారంఉంటుంది కావున ఓటర్లు సుల భంగాఓటు వేయవచ్చని సూచించారు.జిల్లాలో రోజు వారి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ డిస్ట్రిబ్యూషన్‌లిస్ట్‌ను రాజకీయ పార్టీ ప్రతి ప్రతినిధులకు అందజేశారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జి. రవినాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు15 ప్రభాతవార్త:** నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ తెలిపారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 19 నామినేషన్లు చెల్లుబాటులో ఉండగా, మంగళ, బుధవారాలలో నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని దీనితో 15 మంది మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బరిలో ఉన్నట్లు తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి 15 మంది, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం నుండి 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో శాసనసభ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో, స్వేచ్ఛగా నిర్వహించేందుకుగాను మొత్తం 835 పోలింగ్ కేంద్రాలతో పాటు, 3 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 272 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మరో 3 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించామని తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 274 దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలో 289 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఓటర్లు ఓటు వేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నాటికి జిల్లాలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 252,218 మంది ఓటర్లు, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,20,233 మందిఓటర్లు, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలోరెండు లక్షల 35,147 మంది ఓటర్లు మొత్తం 707698 మంది ఓటర్లు ఉన్నారని, వీరికి అదనంగా 780 మంది సర్వీస్ ఓటర్ల ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలో మూడు నియోజకవర్గాలలో కలిపి 12,931 మంది దివ్యాంగ ఓటర్లు, 18 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 24 వేల 380 మంది, 80 సంవత్సరాల పైబడిన ఓటర్లు 6788 మంది ఉన్నారని తెలిపారు. ఎవరైనా దివ్యాంగ ఓటర్లు ఓటు వేయలేని పక్షంలో సాక్ష్యం యాప్ ద్వారా వారికి వీల్‌ఛైర్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 835 పోలింగ్ కేంద్రాలలోని సగం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీలో భాగంగా బుధవారం నుండి ఈనెల 25 వరకు ఓటర్లకు ఓటరు స్లిప్పులను అందజేయడం జరుగుతుందని, అయితే ఈ స్లిప్పులు కేవలం ఓటు హక్కును తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగపడతాయని, ఓటు వేసేందుకు ఉపయోగపడదని, ఓటర్లు ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నకల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని గుర్తింపుగా చూయంచి ఓటు వేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులు, అత్యవసర సేవలు అందించే వారి కోసం పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరిగిందని, రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో ఓటుహక్కు ఉండే నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, ఫెసిలిటేషన్ కేంద్రంలో మాత్రమే పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న వారు ఓటుహక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని, పోలీసులు ఇతర అత్యవసర సర్వీసుల వారికి ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్‌లో కలిపి మొత్తం సౌకర్యాలు ఏర్పాటు చేశామని ముఖ్యంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 16 మంది నోడల్ అధికారులను నియమించామని, 93 సెక్టోరల్ అధికారులను, 9 ఎఫ్ఎస్‌టి బృందాలు, 11 ఎస్ఎస్‌టి బృందాలు, 3 వివిస్టి, 3 వీవిటి బృందాలు, మూడు సహాయక వ్యయ పరిశీలకులు, 17 ఎంసి సి బృందాలు, ఒక ఎంసిఎంసి, జిల్లా స్థాయిలో ఎన్నికల వ్యయ నిర్వహణకు సంబంధించి ఒక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇవే కాకుండా ఐదు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, వీటితోపాటు అన్ని రకాల ఫిర్యాదులను సి విజిల్ ద్వారా స్వీకరించడం జరుగుతున్నదని, 1950 కాల్ సెంటర్‌ద్వారా కూడా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సోషల్ మీడియా, ఎంసీఎంసీ ద్వారా వచ్చే అన్ని రకాల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సువిధ ఆప్ ద్వారా సింగిల్‌విండో పద్ధతిలో అన్ని రకాల అనుమతులను ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలీస్ పెట్రోలింగ్, సీఏఎఫ్ బృందాల బందోబస్తు ఏర్పాటు చేశామని, మొదటి విడతన రెండు కంపెనీల సిఏఎఫ్ బృందాలు జిల్లాకు రావడం జరిగిందని, రెండవ విడతన ఈనెల 20న ఆరు కంపెనీల సిఏఎఫ్ బృందాలు రానున్నాయని, వీరందరూ ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీ చెక్ పోస్టుల తనిఖీ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అదేకాక పోలింగ్ రోజు కర్ణాటక రాష్ట్రం నుండి మరో 750 మంది పోలీస్ ఫోర్స్ వస్తున్నట్లు తెలిపారు. నగదు, మద్యం సీజ్ చేయడంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు మూడు కోట్ల 55 లక్షల విలువైన నగదు, 2600 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అదేవిధంగా ఎప్పటికప్పుడు పోలీస్ బందోబస్తు పక్కాగా నిర్వహిస్తున్నామని, 1950 హెల్ప్ లైన్‌తో పాటు, పోలీస్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జె. ఇస్రా తదితరులు హాజరయ్యారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

**- నియోజకవర్గాల వారిగా బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు అసెంబ్లీ స్థానాలకు పోటీలో నిలిచే అభ్యర్థులు తమ తమ నామినేషన్లు దాఖలు చేశారు. 13న నామినేషన్ల స్క్రూట్నీ, 15న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో అభ్యర్థుల సమక్షంలో పకడ్బందిగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బరిలో 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని, మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నోటాతో కలిపి మొత్తం 16 మంది నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గ బరిలో 3 అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని, 24 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నోటాతో కలిపి మొత్తం 25 మంది కల్వకుర్తిఅసెంబ్లీ ఎన్నికలబరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీను తెలిపారు. కొల్లాపూర్ శాసనసభ నియోజకవర్గ బరిలో 4 అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని, 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నోటాతో కలిపి మొత్తం 15 మంది కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ తెలిపారు.అచ్చంపేట శాసనసభ నియోజకవర్గ బరిలో 3అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని, 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, నోటాతో కలిపి మొత్తం 15 మంది అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు.

## అలంపూర్‌లో ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ

- ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ

**ఇటిక్యాల,నవంబరు 15 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి సాధారణ ఎన్నికలలో భాగంగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు బుధవారం అలంపూర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఐదుగురు అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు అదేవిధంగా 13 మంది ఎన్నికల బరిలో అభ్యర్థులు ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో ఐదుగురు అభ్యర్థులలో నవ తులసి పార్టీకి చెందిన రాజా రమేష్, అయిజకు చెందిన స్వతంత్ర అభ్యర్థి మేరమ్మ, వెంకటరమణ నగర్‌కు చెందిన విజయకుమార్, బిజెపి పార్టీ నుండి నామినేషన్ వేసిన బంగి లక్ష్మణ్ తెలంగాణ రాజ్యసమితి పార్టీ నుండి ప్రేమలత వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఆర్వో తెలిపారు. అంతేకాక అలంపూర్ నియోజకవర్గం నుండి బరిలో ఉన్న 13 మంది అభ్యర్థుల వివరాలు బీఎస్పీ పార్టీనుండి డా. ఆర్ఎస్ ప్రసన్నకుమార్, బిజెపి పార్టీ నుండి పెరుమాళ్ల రాజగోపాల్, బిఆర్ఎస్ పార్టీ నుండి విజయుడు, కాంగ్రెస్ పార్టీ నుండి అయ్యా అయ్యప్ప సునీల్‌కు (చెరుకు రైతు గుర్తు), ఆల్ ఇండియా సమత పార్టీ నుండి మద్దిలేటికి (పలక) గుర్తు, ధర్మ సమాజ్ పార్టీ నుండి లక్ష్మన్నకు (బ్యాటరీ టార్చ్) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి లింగన్నకు సింహం గుర్తు, స్వతంత్ర అభ్యర్థి గోపాల్‌కు (గ్యాస్ సిలిండర్),సిపిఐ పార్టీ నుండి ప్రసంగికి టివి గుర్తు,స్వతంత్ర అభ్యర్థి బీసన్నకు (హార్మోనియం) మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పి.రాజుకు బ్రష్ గుర్తు, విజయ్‌కుమార్‌కు రోడ్ రోలర్ గుర్తు కేటాయించినట్లు అలంపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.

## హంస వాహనంపై గోవిందుడు

**చిన్నచింతకుంట,నవంబరు15ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవం, పేదలు తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం గోవిందుడు హంస వాహనంపై మాడవీధుల్లో ఊరేగారు. స్వామివారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి వేద పండితుల పూజల అనంతరం అల్లిపూర్ దాసులు పల్లకిని మోశారు. భక్తుల గోవింద నామస్మరణతో స్వామివారి వాహనసేవ కొండపై గల ముఖద్వారం వరకు కొనసాగింది. ఈ హంస వాహన సేవలో భక్తులు పాల్గొని కన్నులారా వీక్షించి పునీతులయ్యారు. ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**చిన్నచింతకుంట,నవంబరు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకుడు గొల్ల సుధాకర్ మాతృమూర్తి మరణించడంతో బుధవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. గత వారం రోజుల క్రితం బిఆర్ఎస్ కార్యకర్త రేవల్లిబాబు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ జన్మదిన వేడుకలు

**దేవరకద్ర,నవంబరు 15 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండల కేంద్రంలో మంగళవారం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ అరవింద్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్‌రెడ్డి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పేరూరు సర్పంచ్ చమన్, నాయకులు కురువ బాలు, రవిందర్‌రెడ్డి, నరేష్, బాలన్న తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన నిత్య అన్నదానం..



**కొత్తకోట,నవంబర్ 15,ప్రభాతవార్త :** అయ్యప్ప సేవాసమతి ఆధ్వర్యంలో ప్రతీయేడాది కార్తీకమాసం అయ్యప్ప దీక్షదారులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమం బుధవారం కొత్తకోట పట్టణం లోని భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకులు శ్రీ గోపాల కృష్ణ గురుస్వామి పూజాకార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమం నేటి నుండి జనవరి 14 వ తేదీ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో పట్టణం లోని అయ్యప్ప దీక్షాదారులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంతం నుండి శబరిమల యాత్రగా వెళ్లే యాత్రికులకు తిరుగు ప్రయాణంలో స్వస్థలాలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతీరోజు దాదాపు 300 నుండి 500 మంది అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులు అందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు మాట్లాడుతూ గత పదేళ్లుగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నామని ఎనిమిదేళ్ల పట్టణం లోని మార్కండేయ ఆలయంలో పూర్తి చేసుకోవడం జరిగిందని యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నామినేషన్ల ఉపసంహరణ ముగింపు..

### బరిలో నిలిచింది వీరే

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు15 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గం నుంచి 15 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మహబూబ్‌నగర్ నుంచి 15, గద్వాల నుంచి 20, కొల్లాపూర్ నుండి 14, కల్వకుర్తి నుంచి 24, అచ్చంపేట 14, దేవరకద్ర 12, నాగర్‌కర్నూల్ 15, అలంపూర్ 13, వనపర్తి 13, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 11 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండనున్నారు.

## వ్యక్తి అదృశ్యం

**చిన్నంబావి,నవంబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన మద్దూరి గోవిందు గత 3 రోజులనుంచి కనబడటం లేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తన అనారోగ్య పరిస్థితి నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి చికిత్స చేయించుకోవడం కోసం శనివారం బయలుదేరి వెళ్లాడు. ఆ రోజు నుంచి తన ఆచూకీ లేదన్నారు. ఎవరికైనా కనబడితే ఈ క్రింది ఫోన్ నంబర్లకు 9652991943, 9515729283, 9581136 026 ఫోన్‌చేసి సమాచారం అందించగలరని వారి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై ఓబుల్‌రెడ్డిని వివరణ కోరగా కేసు నమోదు చేశామని అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించామని దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.



గోవిందు (ఫైల్)

## ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో 1,72,800 వేల అక్రమ మద్యం పట్టివేత



**వీపనగండ్ల,నవంబర్ 16,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని తూముకుంట గ్రామంలో బుధవారం ఫ్లయిం గ్ స్క్వాడ్ టీం ఎన్నికల అధి కారి రవి (ఏఈ),బృందం ఆధ్వర్యంలో అక్రమ మద్యాన్ని పట్టుకోవడం జరిగింది.తూము కుంట గ్రామ వాసి అయిన స తీష్ గౌడ్ ఇంట్లో నిర్వహించ గా ఇంట్లో నిల్వ ఉంచిన 20 కాటన్‌లో 1,72,800 వేల నిల్వ ఉంచిన మద్యం పట్టుకో వడం జరిగిందని ఎఫ్ఎస్టి టీం అధికారి రవి తెలిపారు.ఈ తనిఖీలు అశోక్ కుమార్,అజ్మెద్దీన్ పోలీసు బృందం పాల్గొన్నారు.

## జడ్చర్లలో మద్యం సీజ్

### జడ్చర్ల డిటిసికి తరలించిన సేల్స్‌టాక్స్ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 15 ప్రభాతవార్త:** జడ్చర్ల పరిధిలో అక్రమంగా డిసిఎంలో తరలిస్తున్న మద్యాన్ని అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జడ్చర్ల పరిధిలో డిసిఎంలో రూపాయలు 10 లక్షల విలువ చేసే మద్యాన్ని తరలిస్తుండగా రాష్ట్ర సేల్స్ టాక్స్ కమిషనర్ తనిఖీలో భాగంగా డిసిఎంను పరిశీలించగా ఎలాంటి పత్రాలు లేకుండా మధ్యాహ్నం తరలిస్తుండడంతో పట్టుకున్నారు. వెంటనే



డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డిసిఎం వాహనాన్ని జడ్చర్ల సమీపంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఇదిలా ఉండగా మద్యం పెద్ద ఎత్తున పట్టు పడడంతో అది ఏ పార్టీ నాయకులకు చెందినది అనే కోణంలో పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది. ఏదేమైనా ఎన్నికల వేళ ఇంత పెద్ద ఎత్తున మద్యం పట్టు పడడంతో జడ్చర్లలో హాట్ టాపిక్‌గా మారింది.

## అమరచింతలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ఉత్సవాలు..



యాగశాలలో హెూమం నిర్వహిస్తున్న భక్తులు



నూతన బొడ్రాయి విగ్రహాలకు బియ్యం సమర్పించుకుంటున్న దృశ్యం



అమరచింత పట్టణంలో నూతన బొడ్రాయి ఊరేగింపు

**అమరచింత,నవంబర్ 15,ప్రభాతవార్త :** అమరచింత మునిసిపల్ కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం రెండో రోజు పట్టణంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగ శాలలో వేద పండితులు భువనచందచార్యులు,ప్రసాద్ శర్మ బృందం ఆధ్వర్యంలో హెూమ పూజలు, ధ్యాన దినాదివాసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో అమరచింత మునిసిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ దంపతులు తో పాటు పట్టణానికి చెందిన భక్తులు హెూమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పట్టణంలో మహంకాళి వీధి,శివాజీ నగర్,బీసీ కాలనీ,రాంనగర్,జగన్ వాడ,శ్రీకృష్ణ నగర్,సుభాష్ నగర్‌తో పాటు ఆయా వార్డులలో ఏర్పాటు చేయనున్న నూతన బొడ్రాయి విగ్రహాలకు పట్టణ మహిళలు భారీ ఎత్తున బొడ్రాయి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం సమర్పించుకున్నారు.అలాగే నూతన బొడ్రాయి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో భాజా భజంత్రీ,కోలాటం,కురువ డోలు బాణాసంచ కాల్చుతూ పట్టణంలో భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు.యాగశాలలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ఉత్సవాల పూజా కార్యక్రమానికి మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల కమిటీ నిర్వాహకులు తాటికొండ రమేష్,వెంకటేశ్వర రెడ్డి,నాగభూషణం గౌడ్,కొట్టం విష్ణువర్ధన్ రెడ్డి,కుమ్మరి శ్రీనివాసులు,వీరితోపాటు పట్టణ ప్రముఖులు,భక్తులు భారీగా పాల్గొన్నారు.

## వాస్తవాలను దాచిపెట్టి అవాస్తవాలను ప్రజల్లోకి..

### భూ నిర్వాసితులను పట్టించుకోలేదు.. పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి

**బిజినేపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :** ప్రజలు ఏ లక్ష్యాల కొరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారో ఆ లక్ష్యాలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సమాజాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెట్టి వశపరచుకుని పాలన కొనసాగిస్తున్నాడని ఎన్నడూ లేని విధంగా పది సంవత్సరాలలో భయానికి మారుపేరుగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చారని ఆయన విమర్శించారు. 119 నియోజకవర్గాలలో సమన్యాయం పాటించకుండా ముఖ్యమంత్రి కుటుంబం ఉన్నవారికి మొదట ప్రాధాన్యతగా, బలమైన ప్రజా ప్రతినిధులకు రెండవ ప్రాధాన్యతగా, బలమైన ప్రజాప్రతినిధులకు రెండవ ప్రాధాన్యతగా అడగని వారు అసలే గుర్తుండరని ఆ నియోజకవర్గాలు అట్టడుగు స్థాయిలలోనే ఉన్నాయని తెలిపారు. ప్రజల గొంతుకలను వినిపించే కవులను, కళాకారులను రచయితలు అందరిని తనవంతుకు చేర్చుకొని ప్రభుత్వ వ్యతిరేకత లేకుండా మార్చుకున్నారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయిన భూ నిర్వాసితులను



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తు చేశారు. కొత్తగా ఉద్యోగాలు లేవని, నిరుద్యోగులకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ నిరుద్యోగ వేతనం ప్రవేశపెట్టాలని, పథకాలను హక్కులుగా అమలు పరచాలని ప్రభుత్వ సంస్థలలో అందరికి విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్తుందని ప్రభుత్వాన్ని నిలదీస్తున్న వారందరిపై కేసులు నమోదు చేసి హింసిస్తున్నారని విమర్శించారు. అట్టడుగు జీవితాలు ఉన్నత స్థితికి వస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుపడినట్లు అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కొత్తగా ఉపాధి అవకాశాలు లేవన్నారు. కొత్తగా నిరుపేదలకు భూమి ఇవ్వలేదని, కొత్తగా ఒక్కఎకరం భూమికి కూడా సాగునీరు అందివ్వలేదని ఆయన అన్నారు. నీటి వాటాలో ఒకశాతం కూడా తెలంగాణకు తీసుకురాలేదని అన్నారు. భూ గరిష్ట పరిమితితో భూసంస్కరణలు చేపట్టి నిరుపేదలకు భూములు పంచాలని అన్నారు. రెండు దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అధికారం చేతులు మారిందే తప్ప ప్రజలకు దక్కిందేమి లేదని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఓట్లు అడగడం సరికాదన్నారు. బరిలో నిలబడిన ఎమ్మెల్యే అభ్యర్థుల అందరిలో గెలిస్తే ప్రజల హక్కులను ఇవ్వాలని, ఓడిపోయిన అభ్యర్థులందరు నియోజకవర్గం నుంచి పారిపోకుండా ప్రజల హక్కుల కోసం పాలకులను నిలదీయాలని కోరారు. తొలి కేబినెట్‌లో జిల్లాకు స్థానమే లేదని, పోరాటాల తర్వాతనే ఒక కేబినెట్ మంత్రిని ఇచ్చారని, పాలమూరు జిల్లాకు కొత్తగా ఒక ప్యాకేజీ రాలేది రొటీన్‌గానే పాలన కొనసాగుతుందని సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వీనర్ అశోక్, పాలమూరు అధ్యయన వేదిక కార్యవర్గ సభ్యులు మస్కూరి శంకరయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది..

### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుంది.. ఏఐసిసి పరిశీలకులు విజయ్‌కుమార్..

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 15 ప్రభాతవార్త :** మాగనూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తమిళనాడు నుంచి వచ్చిన ఏఐసిసి పరిశీలకులు విజయ్‌కుమార్ హాజరై పార్టీ విధి విధానాలు, ఎన్నికల్లో చేయాల్సిన కార్యాచరణాలు, కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబానికి తప్ప ఇంకెవరికి ఉద్యోగాలు రాలేదు. లక్ష కోట్లు హైదాబాద్ శివారులో కోట్లు విలువ చేసే పదివేల ఎకరాల భూములు కబ్జాచేసి, తెలంగాణ సంపదను కెసిఆర్ కుటుంబం, ఆయన బినామీలు కొల్లగొట్టినారు. కల్వకుంట్ల కుటుంబంలో బందీగా ఉన్న తెలంగాణ సమాజాన్ని విముక్తి చేద్దాం సంక్షేమ పథకాలను, సంపదను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రతి ఒక్కరికి పంచుదాం కెసిఆర్ అనే చీడపురుగును ఏరి పారేద్దాం తెలంగాణ రాష్ట్రంను సస్యశ్యామలం చేసుకుందాం అలాగే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఊరువాడా, చిన్న, పెద్ద, ఆడ,మగ ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరం కృషిచేద్దామన్నారు. మక్తల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో మాగనూరు, కృష్ణ మండలాల అధ్యక్షులు ఆనంద్, రాజప్పగౌడ్, సీనియర్ నాయకులు రవిందర్, శ్రీనివాస్‌రెడ్డి, శివరామ్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, శంకర్‌లింగం, నరసింహారెడ్డి, యాకుబ్ అలీ, రఘువీర్‌రెడ్డి, దండు సత్యనారాయణ, రాకేష్, రాములు, వర్కూర్ ఆంజనేయులు, వేణుగోపాల్, నరేష్, దండు ఆనంద్, మారెప్ప, సాకలి బాలప్ప, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐసిసి పరిశీలకులు విజయ్‌కుమార్

## విద్యార్థులకు రెడ్‌క్రాస్ ప్రోత్సాహం అభినందనీయం..

### -జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్ -లక్ష్మీపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం

**దేవరకద్ర,నవంబరు 15 ప్రభాతవార్త:** విద్యార్థులకు రెడ్‌క్రాస్ ప్రోత్సాహం అభినందనీయమని జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్ అన్నారు.విధ్యార్థులకు వివిధ రంగాలలో రాణించే వారికి రెడ్‌క్రాస్ ఎంతగానో ప్రోత్సాహిస్తుందన్నారు.దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా జూనియర్ రెడ్‌క్రాస్ అధ్వర్యంలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు బహుమతును,ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అశ్విని చంద్రశేఖర్ ప్రసంగించారు.విధ్యార్థులతో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు రెడ్‌క్రాస్ అందిస్తున్న సహకారం గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసిద్,చంద్రశేఖర్, విద్యావాలంటీర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపల్లిలో ప్రశంసాపత్రాలు అందుకొన్న విధ్యార్థులతో ఉపాధ్యాయులు

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయమందించిన వర్కింగ్ ప్రెసిడెంట్

**వంగూరు, నవంబర్ 15 ప్రభాతవార్త:** వంగూరు మండలం రంగాపూర్ గ్రామం దేవునితాండకు చెందిన ఇద్దరు ఒకే రోజు మృతి చెందడం బాధకరం. విషయం తెలుసుకున్న అచ్చంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య అసెంబ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతకు ముందు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండలంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తరుపున అండగా నిలిచి ఆదుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని వారి బాగోగులను చూసుకోవడమే నాయకుడి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత స్వలాభాల కోసం ఆరాట పడకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహద పడుతూ కష్ట సుఖాల్లో పాలు పంచుకొని ఎల్లవేళలా తోడు నీడై ఉండి వారిని ఆదరించడమే మా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రాజు, నాయకులు మొగులయ్య, నాగరాజు, డంజా, మోహన్, శంకర్, తిరుపతి, జగన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత..

**వీపనగండ్ల,నవంబర్ 16,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వీపనగండ్లలో దీపావళి పండుగ గంగమ్మ జాతర సందర్భంగా విపిఎల్ 3 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మంగళవారం రాత్రి బహుమంతల ప్రధాన చేశారు.ఈ పోటీల్లో కింగ్స్ టీం మొదటి బహుమతి,టైగర్స్ టీం రెండో బహుమతి గెలుచుకున్నాయి.మొదటి బహుమతి 15000 రూపాయలు రెండవ బహుమతి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు దోహదపడతాయని అన్నారు.పోటీలు నిర్వహించిన క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఎత్తు కృష్ణయ్య,గ్రామస్తులు రజాక్,మోహన్ గౌడ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కింగ్స్ టీంకు మొదటి బహుమతి అందజేస్తున్న అతిథులు

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,నవంబరు15 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు మంగళవారం రైతులు విక్రయానికి 3110 కింటాళ్ల సోన ధాన్యాన్ని తీసుకవచ్చారు.అయితే అత్యధికంగా కింటాల్ సోన ధాన్యానికి రూ.2409 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.2105 ధర పలికింది.అలాగే 192 కింటాళ్ల హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా 1849ధర పలికింది.అలాగే అతితక్కువగా 1814 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఒక నామినేషన్ ఉపసంహరణ

**మక్తల్,నవంబరు15 ప్రభాతవార్త:** నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో పోటీచేసిన వారిలో ఒకరు తమ నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎం.పద్మజ తన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## చిత్తనూరు గ్రామాల్లో పోలింగ్ బూతులను సందర్శించిన అబ్జర్వర్



**మక్తల్,నవంబరు 15 ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ అబ్జర్వర్ డిఐజి ధృవ్ బుధవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ టౌన్ లోని చిత్తనూరు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌ను పరిశీలించి, ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ బూత్‌ల దగ్గర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడ గ్రామ ప్రజలతో ఎన్నికలకు సంబంధించిన విషయాల గురించి మాట్లాడారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

**ఇటిక్యాల,నవంబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని మంగలి రాజశేఖర్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఇటిక్యాల సర్పంచ్ రవి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి మృతి చెందిన రాజశేఖర్ భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలి



**ఇటిక్యాల,నవంబరు 15 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 30వ తేదీన ఎన్నికలు జరుగుతుండగా గ్రామంలోని ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రాఘవ ఓటర్లను కోరారు. బుధవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు అలాగే యువ ఓటర్లు గ్రామంలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ ఎంపిడిఓ రాఘవ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.



పార్టీ కండువ కప్పుతున్న రఘునందన్‌రావు

## రఘునందన్‌రావు సమక్షంలో బిజెపిలో చేరిన యువకులు

**దుబ్బాక, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలిచిన మూడు సంవత్సరాల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులు చూసే దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో యువకులు, నాయకులు బిజెపిలో బుధవారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారని, అభివృద్ధి కేవలం రఘునందన్‌రావుతోనే సాధ్యమని గ్రహిస్తున్న ప్రజలు బిజెపిలోకి అధికసంఖ్యలో రావడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిధుల కోసం అసెంబ్లీలో కొట్లాడి దుబ్బాకకు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. పేదలకు కొండంతఅండాగా బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు ఉంటారన్నారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటు కష్ట సుఖాలు ఎరిగిన నాయకుడని, ఆపద వస్తే తక్షణమే ఆదుకునే నాయకుడన్నారు. అందుకే రఘునందన్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపి తీర్థం తీసుకోవాడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## 'సురభి తల్లి బిడ్డ సంరక్షణ పథకం'




మాట్లాడుతున్న సురభి హరేందర్‌రావు

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 15, ప్రభాతవార్త:** సిద్దిపేట అర బ్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి సురభి మెడికల్ కళాశాల, అసుపత్రిలో బుధవారం బాలల దినోత్సవం సందర్భంగా సురభి తల్లి బిడ్డల సంరక్షణ పథకం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సురభి హరేందర్‌రావు మాట్లాడుతూ సురభి హాస్పిటల్‌లో ప్రసవించిన తల్లి బిడ్డ లకు ఉచిత వైద్యం అందించడంతోపాటు బేబీ తండ్రి,అమ్మమ్మ, తాతయ్య, నానమ్మ, తాతయ్యలకు సురభి కార్డు ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. అసుపత్రిలో 300 మందికి ఉచితంగా ప్రసవాలు చేయడం జరి గిందన్నారు. సురభి తల్లి బిడ్డ సంరక్షణ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాంప్రసాద్, అసుపత్రి డిన్స్ రఫీ, ప్రిన్సిపాల్ రామనకుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ శివరామచారి, అడిషనల్ సూపరింటెండెంట్ గోపిచంద్, గైనిక్ ఎచ్‌ఓడి తోగరికర్, డాక్టర్లు శివలత, స్రవంతి, శేషు, వింధ్య, అపూర్వ, సందీప్, సౌజన్య, పిఆర్వో పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు : ఎస్ఐ

**అల్లాదుర్గం, నవంబరు 15, ప్రభాతవార్త:** వాహన చోదకులు సెల్‌ఫోన్ లో మాట్లాడొద్దని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్‌ను ధరించాలని, కార్లు నడిపే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని చెప్పారు. వాహనాలకు ఇన్సూరెన్స్ సమయానికి కట్టుకోవాలన్నారు. మండలంలో కొందరు వాహనాల నంబర్లను మార్చుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారు ఇకనుంచి వాహనాల నంబర్లు మార్చుకుని తిరగొద్దని, అలా చేస్తే సీజ్ చేసి ఆర్‌టిఏ అధికారులకు అప్పగించడం జరుగుతుందని హెచ్చరించారు. మంగళవారం మండలంలోని సీతానగర్ మెయిన్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో మైనర్లు మృతి చెందడం బాధాకరమని, చిన్నారులకు వాహనాలు ఇవ్వవద్దని హితవు పలికారు. వాహన చోదకులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు వివరించారు.

## నేడు మొగుడంపల్లి మండల సమావేశం

**జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 16వ తేదీన నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్ తెలిపారు. ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు ప్రారంభం అయ్యే సమావేశానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో సమావేశానికి విధిగా హాజరుకావాలని మహేష్ పేర్కొన్నారు.

## ఆరు మంది నామినేషన్ల ఉపసంహరణ

**జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎస్సీ అసెంబ్లి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి 30 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసుకోగా 6 మంది అభ్యర్థులు బుధవారం తమ నామినేషన్ లను ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు. స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్ సమర్పించిన ఎర్రోళ్ల దీపక్, బేగరి దశరథ్, ఎడ్ల చంద్రశేఖర్, ఏర్పుల అశోక్, చంద్రశేఖర్, మేతరి చంద్రశేఖర్‌లు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు.

## హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో 19 మంది అభ్యర్థులు

**హుస్నాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** నవంబర్ 30వ తేదీన ముగిసిన నామినేషన్ ప్రక్రియలో హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో ఎమ్మెల్యేగా పోటీ పడేందకు 34 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా అందులో 15 మంది బుధవారం ఉపసంహరించుకున్నారు. కాగా మొత్తం 19 మంది ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు హుస్నాబాద్ ఎన్నికల అధికారి, ఆర్డీవో బెన్‌షాలోమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబర్ 15 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన నాల కిష్టయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, ఉప సర్పంచ్ అంతని మహేష్ మృతుడికుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.వీరితోపాటు హనుమంతరెడ్డి, స్వామి, అమరేందర్, మల్లేష్, వెంకటయ్య, నగేష్, కనకయ్య, లక్ష్మయ్య, రాజు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజరు వాహబ్

**హుస్నాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజరు బాబా వాహబ్ అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్‌లోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ సతీష్‌తో కలసి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, చదువుకున్నవారే ఎక్కువ సైబర్ నేరాలకు గురై డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసెజ్‌లు, లింకులు, ఫోన్‌కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని చెప్పారు. ఒకవేళ అనుమానం వస్తే సంబంధిత బ్యాంక్ బ్రాంచికి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాలకు పాల్పడితే 24 గంటల్లో 1930 నెంబర్‌ను సంప్రదిస్తే పోయిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం ఈ విషయంపై విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న వాహబ్

# ఒకేచోట అష్టాదశ శక్తిపీఠాలు

**డాక్టర్ కెవి రమణాచారి**

**కొండపాక, నవంబర్ 15, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేనటువంటి అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయాలు సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని ఆనంద నిలయం(వృద్ధాశ్రమం) పక్కన ఏర్పాటు చేయడం గొప్ప విషయమని బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు కె.వి.రమణాచారి అన్నారు. బుధవారం నూతనంగా నిర్మించిన అష్టాదశ శక్తిపీఠల ఆలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు శక్తిపీఠలను దర్శించుకోవడానికి దేశమంత తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు అన్ని శక్తిపీఠాలు ఒకే చోట అన్నిఆలయాలను నిర్మించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించడం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో అష్టాదశ శక్తిపీఠాలతో పాటు ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి మహాస్వామి, మాధవానంద సరస్వతీస్వామి చేతుల మీదుగా అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అష్టాదశ శక్తిపీఠాలతో పాటు ఉమా రామలింగేశ్వరస్వామి,సుబ్రమణ్యస్వామి, గణపతి, అమ్మవార్ల విగ్రహాలను చైన్నయ్, తిరుపతిలో తయారు చేయించడం జరుగుతుందన్నారు. రామా లింగేశ్వరస్వామి మరకత లింగం చేయించడం జరిగిందన్నారు. ఈ నెల 27న ఉదయం 4 గంటలకు యంత్ర, మంత్ర, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమవుతయన్నారు. దాదాపు రూ॥ 5.50 కోట్ల పైచిలుకు నిధులను ఖర్చుచేసి నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వర స్వామి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాల పత్రికను అవిష్కరించారు. గట్టు రాం రాజేశం సంకల్పించి ముందుగా ఇచ్చిన రూ॥ కోటి 50 లక్షలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయాల కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఫౌండర్ ట్రస్ట్రీలు పెద్ది వైకుంతం, అమర్‌నాథ్, గట్టు రవి, శ్రీధర్, శ్రీకాంత్, ప్రసాద్, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన పత్రికను



చిన్నశంకరంపేటలో బుధవారం సాగుతున్న వారంతపు సంత

# అంగట్లో పరేషాన్...

## జేబులో ఫోన్ పెట్టుకుంటే అంతే సంగతులు

**చిన్నశంకరంపేట, నవంబర్ 15,ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతి బుధవారం అలాగే గవ్వలపల్లి చౌరస్తాలో ప్రతి సోమవారం వారంతపు సంత జరుగుతుంది. ఈ సంతలో సెల్‌ఫోన్ దొంగలు రెచ్చిపోతున్నారు. ప్రతి వారంతపు సంతలో 2 నుండి 3 సెల్ ఫోన్‌లు పోవడం పరిపాటిగా మారింది. దీంతో వినియోగదారుల సంతకు రావాలంటేనే జంకుతున్నారు. ఇటీవల చరవాణీల దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి. మండల పరిధిలోని ఇటీవల ఏర్పాటైన పరిశ్రమలలో పనిచేసే కార్మికులు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వారే అధికం. చిన్నశంకరంపేట పట్టణంలో ఇరుకైన రహదారుల పుర వీధుల్లో, కురగాయల దుకానాలు ఏర్పాటు చేయడం వల్ల నడువడానికే ఇబ్బందిగా మారిన తరుణంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతకు సాయంత్రం కంటే ఎక్కువగా సాయంత్రం 5 గంటల తరువాత వచ్చే వారు అధికంగా ఉంటారు. రాత్రి 8 గంటల వరకు సంత జనాలతో కిట కిటలాడుతుంది.

**కళ్లు మూసి తెరిచే లోపు...**

పట్టణంలోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటూ సిమెంట్ ఇటుకలను అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు మల్లిఖార్జున్. బుధవారం సాయంత్రం సంతకు కూరాగాయలను కొనేందుకు వెళ్లాడు. చరవాణిని జేబులో పెట్టుకున్నప్పటికి దొంగలు ఎలా దొంగిలించారో తెలియడం లేదని, తన వ్యాపారా లావాదేవిల వివరాలు అన్ని చరవాణిలో ఉన్నాయని అతడు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**బొంరాస్‌పేట్, నవంబర్ 15,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండలం ప్రభుత్వ ప్రాథమికపాఠశాల పూర్యానాయక్ తండాలో నవంబర్ 14ను పురస్కరించుకోని బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరిగిందని పాఠశాల ఎచ్‌ఎం,టీవివి నాయకులు రవీందర్ గౌడ్ తెలిపారు. స్వయంపరిపాలన దినోత్సవంలో ఎంఈఓగా అజయ్, పరిశీలకులుగా అరవింద్, ఎచ్ ఎంగా రజిత, ఉపాధ్యాయులుగా నిఖిత, అక్షిత, ప్రీతి, స్నేహ ఉత్సహంగా పాల్గొన్నారు.

## శిలాఫలకాలకే పరిమితమైన ఎమ్మెల్యే ఆనంద్ పనితీరు

### -కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబర్ 15, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ పనితీరు శిలాఫలకాలకే పరిమితమైందని, నియోజకవర్గంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ అభ్య ర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మండలంలోని సిద్ధులూర్, కొటాలగూడెం, పీరంపల్లి, పులుసుమామిడి, కామారెడ్డిగూడ, బురాన్‌పల్లి, గొట్టిముక్క, ద్యాచారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల దరువులతో పోతు రాజుల న ృత్యాలతో మంగళ హారతులతో ప్రసాద్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజలందరూ తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే సిద్దులూరు కట్ట మైసమ్మ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీల పథకాలను గడపగడపకు అందిస్తానని మాజీ ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గ్రామ గ్రామన బ్రహ్మరథం పడుతున్నారని, ఎన్నికల్లో వికారాబాద్ గడ్డపై కాంగ్రె స్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో అభివృద్ధికి నోచుకోలేదని, శీలా ఫలకాలు తప్ప అబివృద్ధి కనిపించడం లేదని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కోసం పని చేయడం లేదని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఆయనకు సులభం కావడం కోసమే నాయకులతో మంతనాలు చేస్తున్నారని ఆరోపించారు.



## ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

**పరిగి, నవంబరు 15,ప్రభాతవార్త :**

శాసనసభ ఎన్నికల సందర్భంగా పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో చేపట్టిన ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎస్పీ కోటిరెడ్డిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. బుధవారం పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో డిసెంబర్ 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా, కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన పనులను చేపట్టి వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాల ను సాధారణ ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు,వసతులు,సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తపరిచారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలా క్స్,ఎస్పీ కోటిరెడ్డి,వికారాబాద్ రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, ఆర్ అండ్ బి సురేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి, తహసీల్దార్ ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కడ్తాల్, నవంబరు 15 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యుడు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. సాలార్పూర్ గ్రామానికి చెందిన జేమ్లు, హరియా రెండు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జడ్పీటిసి బుధవారం ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించగా హరియ కుటుంబానికి ఎంపిటిసి ప్రియా రమేష్ రూ. 3 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం న్యామంతపూర్ గ్రామానికి చెందిన గోపాల్‌దాస్, కృష్ణయ్య కుటుంబీకులను పరామర్శించారు. కృష్ణయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కొప్పుల లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో వారి ఇంటికి చేరుకొని లింగాను పరామర్శించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, రవిందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు లచ్చిరామ్‌నాయక్, ప్రియా రమేష్, మాజీ ఎంపిటిసి సువాలి, పంతునాయక్, నాయకులు గంప శ్రీను, చంద్రయ్య, శ్రీకాంత్, శ్రీను, జంగయ్య, కృష్ణ పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**షాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త :**

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, మన్మర్రి,కుర్వగూడ, పోతుగల్, పోతుగల్ తండా, మక్తగూడ, సంకేపల్లిగూడ,శేరిగూడ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర భ్బంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్, బీఆర్‌ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందు కే బీజేపీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత వ్ం 70ఏళ్ల పాలనలో పేదల బ్రతుకులు ఏమి మార్చలేదన్నారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆ ర్ఎస్ దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలే దన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు అవకాశం ఇచ్చిన ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షు లు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, సత్యం, మల్లి ఖార్జున్, శ్రీశైలం, గోపాల్, నారాయణ, మహేష్, రవిగౌడ్, శ్రీనివా స్‌రెడ్డి ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ అచార్య, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా పోలింగ్‌లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు స్నేహితులు, కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. యువత తమ శక్తిని, ఓటు రూపంలో తమ భవిష్యత్తును మార్చేలా వినియోగించుకోవాలన్నారు. మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకునే విద్యార్థులు ఎలా ఓటు వేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ? అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాసం శ్రీనివాస్, సుజాత, అయోధ్య రెడ్డి, గోపాల సుదర్శన్, శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయదేవ్ ఆచార్య, పాల్గొన్న విద్యార్థులు

## రిటైర్డ్ ఏఎస్ఐ ప్రభాకర్‌రాజ్‌కి ఘన నివాళులు

**పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ ప్రతికంఠం ప్రభాకర్‌రాజ్ అనారోగ్యంతో మంగళవారం అర్ధ రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ప్రభాకర్‌రాజు నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందచేస్తున్న శివంపేట సర్పంచ్ రాజిరెడ్డి

**పుల్కల్, నవంబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన ఆడపిల్లల పెళ్లిళ్లకు సర్పంచ్ ఆర తులం బంగారం అందిస్తూ వస్తున్నారు. గ్రామానికి చెందిన పెట్టి విఠల్ కుమార్తె ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో తనకు బంగారం వద్దు డబ్బులు కావాలని సర్పంచ్‌కు వినతిచేయగా సర్పంచ్ నగదును అందచేసి ఆర్థికంగా ఆదుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కిరణ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు పోచమ్మ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లాగల రాజు, డాకూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి : మంద పవన్



సమావేశంలో మాట్లాడుతున్న మంద పవన్

**హుస్నాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ఈనెల 17వ తేదీన సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ప్రకటించారు. బుధవారం పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో పవన్ మాట్లాడుతూ సమావేశానికి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు మర్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, పార్టీ మండల కార్యదర్శులు గడిపె మల్లేష్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, కొమ్ముల భాస్కర్, గోపి, కార్యవర్గ సభ్యులు స్వామి, కొయ్యడ సృజన్‌కుమార్, సత్యనారాయణ, ఎడల వనేష్ పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుని కుటుంబానికి పరిహారం అందజేత



కార్మికుని కుటుంబసభ్యులకు చెక్కును అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, నవంబర్ 15, ప్రభాతవార్త: :** మృతి చెందిన పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన కార్మికుడి కుటుంబానికి బుధవారం పరిహారం అందచేశారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన కుంచారం సాయికుమార్(25), మూడు నెలల క్రితం మృతి చెండగా, అతడి కుటుంబానికి పరిశ్రమ నుంచి వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్‌తో పాటు కార్మికుల ఒకరోజు వేతనంతో కలిపి 2,73,472 రుపాయల చెక్కును యూనియన్ అధ్యక్షులు కె.రాజయ్య, హెచ్‌ఆర్ కరీం, యూనియన్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఇతర కారణాల వల్ల కార్మికుడు చనిపోయాడని ఆయన అన్నారు. అగ్రిమెంట్ ప్రకారం చనిపోయిన కార్మికునికి యజమాన్యం ఇవ్వాల్సిన అన్నింటిని, కార్మికుల ఒకరోజు వేతనాన్ని కలిపి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. యజమాన్యాలు చనిపోయిన కార్మికుల పట్ల మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్, కుమార్‌గౌడ్,సుధాకర్‌లు ఉన్నారు.

## నర్సాపూర్ అసెంబ్లీ బరిలో 11 మంది అభ్యర్థులు

**నర్సాపూర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** నర్సాపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి మొత్తం 16 నామినేషన్‌లు దాఖలయ్యాయి. బుధవారం ఐదు మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. కాగా ఎన్నికల బరిలో మొత్తం 11 మంది వివిధ పార్టీలకు చెందినవారు ఉన్నారని ఆర్వో శ్రీనివాసులు, డిఏవో సదానందం తెలిపారు.

## నేడు నర్సాపూర్‌కు సిఎం కెసిఆర్ రాక

**నర్సాపూర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణానికి గురువారం సిఎం కెసిఆర్ రానున్నారు. నర్సాపూర్‌లో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ఈ సభ ఏర్పాట్లను మంత్రి హరీష్‌రావు పరిశీలిచడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతారెడ్డి ఎన్నికల బరిలో ఉన్నందున నర్సాపూర్ పట్టణానికి వస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను కోరారు.

## విద్యార్థులతో మాక్ పోలింగ్

**చిన్నశంకరంపేట, నవంబర్ 15,ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఎన్నికల నిర్వహణపై పోలింగ్‌పై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఓటు హక్కును వినియోగించుకోవడం మన బాధ్యత అని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

## యాచారం సాగర్ రహదారిపై ప్రమాదాలు



ప్రమాదాలకు దారిస్తున్న యాచారంలో సాగర్‌పై ఉన్న బ్రేక్ కట్ట

**యాచారం నవంబరు15,ప్రభాతవార్త :** యాచారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న సాగర దారిపై గల బ్రేక్ కట్ట ఎంతోమంది ప్రాణాలను గాల్లో కలుపుతున్న ఎన్నో మార్లు సంబంధింత అధికారులకు ఫీర్యాదు చేసిన పట్టించుకునే నాథుడు కరవయ్యాడని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాచారం మండలంలోని సాగర్ రహదారి నిరంతరం వాహనాల రద్దీ ఎంతగానో ఉంటుంది. గ్రామపంచాయతీ సమీపంలో గతంలో వాహనాలు వేగం తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్ వేశారు.అది గమనించని ఎంతోమంది ప్రయాణికులు చూసుకోలేక తీవ్ర ప్రమాదాలకు గురైతున్నారు.స్థానికులు ఎంతోమంది దీనిపై పిర్యాదు చేసిన సంబంధిత గ్రామ సర్పంచ్ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు వందమందికిపైగా అక్కడ స్థలంలో ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది ఆసుపత్రుల పాలయ్యారని అక్కడ స్థానికులు తెలుపుతున్నారు.ప్రయాణికుల ప్రాణాలు కాపాడడం కోసం తక్షణమే అలా ఉన్న బ్రేక్ కట్టను తీసేసి సమాంతరంగా ఉండే వేగాన్ని నియంత్రించే పరికరాలతో కూడుకున్న బ్రేక్ నియంత్రణ వాటిని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రాణాలు పోతే గాని సమస్య పట్టదా అన్నట్టు ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే పంచాయతీ కార్యదర్శి ,సర్పంచ్ దానిపై పరిష్కారం కోసం కృషి చేయాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కోరం లేక జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా



సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి

**వికారాబాద్,నవంబర్ 15, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి.సునీతారెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, వైస్ చెర్మన్ బి.విజయకుమార్, బంట్వారం జడ్పిటిసి సభ్యురాలు సంతోషలు మాత్రమే హాజరయ్యారు. జిల్లాలో 19 మంది జడ్పిటిసి సభ్యులు ఉండగా, కేవలం ముగ్గురు సభ్యులు హాజరయ్యారు. సభ్యులు లేకపోవడంతో కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు జడ్పి సిఇఓ జానకిరెడ్డి తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహించే తేదీని త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి, జిల్లా అధికారులు తరుణ్ కుమార్, పాల్వన్‌కుమార్, మల్లేష్, కోటాజీ, సుధారాణి, ఉపేందర్, జాకబ్, బాబు మోజెస్, బాబు శ్రీనివాస్, రేణుకాదేవీ,వినయ్ కుమార్, రాజేశ్వర్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**షాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త :** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తిర్మలాపూర్, మన్మర్రి,కుర్వగూడ, పోతుగల్, పోతుగల్ తండా, మక్తగూడ, సంకేపల్లి గూడ,శేరిగూడ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందు కే బీజేపీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత ్వం 70ఏళ్ల పాలనలో పేదల బ్రతుకులు ఏమి మార్చలేదన్నారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆ ర్ఎస్ దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షు లు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, సత్యం, మల్లి ఖార్జున్, శ్రీశైలం, గోపాల్, నారాయణ, మహేష్, రవిగౌడ్, శ్రీనివా స్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు

**కొడంగల్ నవంబర్ 15ప్రభాతవార్త**

కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్దులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.బుధవారంతో ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణ ముగియడంతో ఇద్దరు అభ్యర్దులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈనెల 3 నుంచి ఈనెల 10 వరకు నామినేషన్‌ల దాఖలు గడువు ఉండడంతో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్దులతో పాటు మొత్తం 16 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా నామినేషన్‌ల స్క్రూటినీలో ఒక అభ్యర్ది ఫాం-ఏ,ఫాం-బి సమర్పించక పోవడంతో 15 మంది అభ్యర్దులు ఉండగా నామినేషన్‌ల ఉపసంహరణలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్దులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో బరిలో 13 మంది అభ్యర్దులు ఉన్నట్లు తెలిపారు.

# జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల బరిలో 61 మంది అభ్యర్థులు

**-అత్యధికంగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-జిల్లాలో 1133 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**-విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 15, ప్రభాతవార్త:** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 61 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయని, వికారాబాద్ అసెంబ్లీ స్థానానికి 12 మంది అభ్యర్థులు, పరిగి అసెంబ్లీ స్థానానికి 15 మంది అభ్యర్థులు, తాండూర్ అసెంబ్లీ స్థానానికి 21 మంది అభ్యర్థులు, కొడంగల్ అసెంబ్లీ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు చెప్పారు. 30వ తేదీన జరిగే పోలింగ్‌కు అవసరమైన ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 9,60,376 ఓటర్లు ఉన్నారని వివరించారు. వారిలో 4,77,508 మంది పురుషులు, 4,82,802 మంది మహిళా ఓటర్లు, 40 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 1133 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఓటరు తుది జాబితాలను రూపొందించడం పూర్తి అయిందని గుర్తింపు పొందిన అభ్యర్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఓటర్లకు ఓటరు స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఓటర్ స్లిప్పులను 22, 23 తేదీలలో పూర్తి అవుతుందన్నారు. ప్రతి కుటుంబానికి అన్ని విషయాలు తెలిసేలా రూపొందించిన ఓటర్ గౌడ్ బుక్‌లెట్ తోపాటు సి.విజిల్ యాప్‌కు సంబంధించిన బుక్‌లెట్ అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో హోం ఓటింగ్ కు సంబంధించి 300 మంది ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రచారాన్ని నిర్వహించుకోవచ్చని, ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఓటింగ్ శాతం పెరిగేలా జిల్లాలోని ఓటర్లు అందరు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు.

## పేదలకు అందాల్సిన భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నారు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి,కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి

**- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి**
**- కిషన్‌రెడ్డి చేసిన భూ కబ్జాల వివరాలన్ని మావద్ద ఉన్నాయి**
**- పరిశ్రమల పేరుతో భూములు సేకరించి ఒక్కరికి కూడ ఉద్యోగం ఇవ్వలేదు**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం బస్ డిపో పక్కన ఉన్న భూమిలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించాలని కాంగ్రెస్ కోట్లాడితే రాత్రికి రాత్రే ఓఆర్సి తెచ్చి కబ్జా చేసి పాట్లు చేసి అమ్ముకున్న ఘనత మంచిరెడ్డి కిషన్‌రెడ్డిదేని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి,కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం మంచాల మండలంలో ప్రచారం నిర్వహించారు.రంగాపూర్,జాపాల్ మధ్యలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇబ్రహీం పట్నంలోని ఫార్మాసిటి, ఆధిబట్లలో ఉద్యోగాల పేరుతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని పేదల భూములు గుంజుకొని భారీ భూ కుంభకోణం చేసారని ఆరోపించారు. యాచారం మండలం మేడిపల్లి, తాడిపర్తి ఫార్మసిటిలో అధికార పార్టీ ఎమ్మెల్యే సుమారు రూ.63కోట్ల కుంభకోణం చేసాడని ఆరోపించారు. మూడు సార్లు గెలిచి ఇబ్రహీంపట్నంలో చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కలెక్టర్ కార్యలయం ఏర్పటు చేయకూ దదని ఎనిమిది మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు అడ్డుకొని రాజేంద్రనాగర్‌లో ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ తరపున కేసులకు వెనకాడకుండ ఉద్యమం చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కలెక్టర్ కార్యలయం ఏర్పటు చేసు కోవడం జరిగిందన్నారు. దేవుడి దయతో నిండిన ఇబ్రహీంపట్నం చేరువుని కృష్ణా జలాలతో నింపామని పచ్చి అబద్దాలు ఆడారన్నారు. ఇబ్రహీంపట్నం బంగారు తునకగా మార్చడమంటే బంగారు ఘనులల్లో పెట్టుబడులు పెట్టాడమా అని ప్రశ్నించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రే పచ్చి అబద్దాలు మాట్లాడితే దేనికి సంకేమని దుయ్యబెట్టారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసామన్నారు ఎక్కడ కట్టారో చెప్పాలని ప్రశ్నించారు.ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి పశువుల కొట్టంగా ఉంది కనీసం దానిని పట్టించుకునే నాధుడు లేడన్నారు. ట్రైనింగ్‌లో ఉన్న నర్సులతో కూ.ని ఆపరేషన్లు చేయించి నలుగురు మహిళల మరణానికి కారణమయ్యారన్నారు.ఇటీవల ఓ వ్యక్తి కడుపునొప్పితో ఆస్పత్రిలో చికిత్స కోసం వస్తే డాక్టర్లు లేక మరణించిన విషయాలను గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికాంలోకి వచ్చిన వెంటనే ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే అయన అనుచరుడు ఇద్దరు కలిసి చేసిన అవినీతి అక్రమాలు, భూకబ్జాలపై విచారణ జరిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీఅని అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మేజార్టీతో గెలిపాంచాలని కొరారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మిపతి గౌడ్, ఈసి శేఖర్ గౌడ్ (మామ), సిపిఐ నాయకలు నర్సింహ్మా, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

# పైలెట్‌కు పరేషాన్.!

**- కలవర పెడుతున్న పార్టీ ఫిరాయింపులు**
**- తాండూరులో గులాబీ ఎదురు ఈత?**
**- సొంత పార్టీ నేతలే వెన్నుపోటుదారులా ?**
**- అయోమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి**

**తాండూరు, నవంబరు 15, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి సమస్యలు చుట్టుముడుతున్నాయి.పార్టీ పిరాయింపు నేతలతో తీవ్రంగా కలవర పడుతున్నారు. వెన్నంటి ఉండి.. ఆయనతో కలిసి ప్రచారం చేస్తూ.. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పలువురు గులాబీ నేతలు పార్టీ మారడంతో బీఆర్ఎస్ పార్టీలో ప్రతికూలత నెలకొంది.తాండూరు నియోజవకర్గంలోని నాలుగు మండలాలతో పాటు తాండూరు మున్సిపల్ పరిధిలో గులాబీకి ఎదురుగాలీ వీస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పెద్దెముల్, తాండూరు, బషీరాబాద్ మండలాల నుండి పెద్ద ఎత్తున్న నేతలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పిటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సొంత పార్టీ నేతలే వెన్నుపోటు దారులుగా పార్టీలు మారుతున్నారా నా అనుమానులు వ్యక్తం అవుతున్నాయి.అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. అయితే, తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా గత కొంత కాలంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అనుసరిస్తున్న తీరుపై, పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందనే ఆవేదనతోనే పార్టీ మారుతున్నట్లు పలువురు బహిరంగంగానే చెప్పుకోవడం విశేషం. మరోవైపు నియోజకవర్గంలో మూడు మండలాలలో బీఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ మారడంతో కారుకు ఎదురుగాలి వీస్తుందని.. తాండూరులో కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారంటూ.. ప్రతిపక్ష పార్టీల నేతలు జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఏది ఏమైనా అధికార పార్టీపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ప్రతిపక్ష పార్టీలు తమ వైపు తిప్పుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం

**- బీఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి**
**- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి**



ప్రచారంలో పాల్గొన్న మనోహార్‌రెడ్డి

**బషీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి మయంగా మారిందని... కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇండ్లు, సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. బుధవారం బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్, మైల్వార్ తాండ, కంసాన్‌పల్లి, కంసాన్‌పల్లి తాండ, ఎక్మాయి, మంథన్‌గౌడ్ తాండ, ఇందర్‌చెడ్, నావాంధ్గి, గంగ్వార్, క్యాద్గిర, జీవన్గీ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని.. బీఆర్ఎస్ హయాంలో అవినీతి కుంబకోణంలో మునిగిపోయిందని, పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందించారని ఆరోపించారు. బషీరాబాద్ మండల పరిధిలో నిరుపేదలకు, అర్హులైన వారికి బీసీ బంధు, గృహాలక్ష్మి పథకాలు అందాయా అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కోట్ల రూపాయల డబ్బులు ఎలాసంపాదించాడని.. ప్రజల డబ్బులనే దోచుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని కోరారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు జరుగనుందని తెలిపారు. తాండూరు ప్రజలు అవినీతి మయంగా మారిన బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మనోహార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మర్పల్లికి కెటిఆర్ రాక

**మర్పల్లి నవంబర్ 15 ప్రభాతవార్త :** గురువారం నాడు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ మర్పల్లిమండలానికి రానున్నట్లు పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,జడ్పీటీసి మధూకర్,ఎంపిపి లలిత రమేశ్ ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి సినియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా,టౌన్ అధ్యక్షులు గఫార్‌లు తెలిపారు.మండలంలో రోడ్‌షో నిర్వహిండం జరుగుతుందని బంట్వారం,మోమిన్‌పేట్,మర్పల్లి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు కోరారు.

## నేడు జవహర్‌నగర్,మేడ్చల్‌లో రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగ్స్

**-కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 15, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్‌లో, మేడ్చల్‌లో గురువారం టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగ్స్ జరుగుతున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్ నగర్‌లో ఉదయం 10గంటలకు మున్సిపల్ ఆఫీస్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగ్ జరుగుతుందన్నారు. ఆ మధ్యాహ్నం 12గంటలకు మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ జరుగుతుందన్నారు. దీనిలో మేడ్చల్ నియోజకవర్గ నాయకులు, ఏబ్లాక్, బి.బ్లాక్, మండలాల, మున్సిపాల్టీల, కార్పోరేషన్‌ల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,పార్టీ అనుబంధ కమిటీల వారు అందరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ కోరారు.

## ఇ.పట్నం బరిలో 28మంది అభ్యర్థులు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు జోరందుకున్నాయి.నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగి సింది.39 మంది అభ్యర్థులు 54 సెట్ల నామినేషన్లు దాఖలు వేయగా పరిశీలనలో నాలుగు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 35 మిగలగా మంళ,బుద ్వారం ఎడుగురునామినేషన్లు ఉపసంహరింకున్నారు.ఇక బరిలో 28 మంది ఉన్నారు. ప్రచారం జోరందుకుంది.అభ్యర్థులు తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నా రు.ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీల నేతలు విశ్వప్రయత్నాలు చేస్తు న్నారు.అయితే ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది తేలాల్సి ఉంది.30న అసెంబ్లీ ఎన్ని కలు జరగనున్నాయి.డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

# మేడ్చల్ జిల్లా బరిలో 126మంది అభ్యర్థులు

**-64మంది నామినేషన్ల ఉపసంహరణ**
**-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్**
**-మేడ్చల్‌లో 22మంది, మల్కాజ్‌గిరిలో 33మంది, కుత్బుల్లాపూర్‌లో 15మంది, కూకట్‌పల్లిలో 24మంది, ఉప్పల్‌లో 32మంది పోటీ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 15, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన తరువాత 190మంది నామినేషన్లు ఉండగ వీరిలో 64మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు, ఇక ఎన్నికల బరిలో 126మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఆయన పోటీలో ఉన్న అభ్యర్థులు, నామినేషన్ల ఉపసంహరణ వివరాలు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన తరువాత 190మంది అభ్యర్థులు ఉండగ వీరిలో బుధవారం వరకు 64మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ఇక ఎన్నికల పోటీలో 126 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలలో బరిలో ఉన్న వారి వివరాలు తెలియజేశారు. మేడ్చల్‌లో 105నామినేషన్లు స్వీకరించగ, వీటిలో 38తిరస్కరించబడినట్లు, 67మంది ఉండగ వీరిలో 45మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు, ఇక ఎన్నికల బరిలో 22మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. మల్కాజ్‌గిరిలో 49నామినేషన్లు రాగ వీటిలో 8తిరస్కరించగ, 41మంది ఉండగ వీరిలో 8మంది నామినేషన్లు విరమించుకున్నట్లు, ఇక ఎన్నికల బరిలో 33మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో 32నామినేషన్లు స్వీకరించగ వీటిలో 10మందివి తిరస్కరించగ, 22మందిలో 7మంది తన నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఇక బరిలో 15మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి నుంచి 38నామినేషన్లు స్వీకరించగ, వీటిలో 12నామినేషన్లు తిరస్కరించబడగ, 26మందిలో ఇద్దరు మాత్రమే నామినేషన్లు ఉపసంహరించుకోగా ఎన్నికల బరిలో 24మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పల్‌లో 37నామినేషన్లు స్వీకరించగ వీటిలో ముగ్గురి నామినేషన్లు తిరస్కరించబడగ, 34మంది ఉండగ వీరిలో ఇద్దరు మాత్రమే నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు, ఇక ఎన్నికల బరిలో 32మంది పోటీలో నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఇక ఈ నెల 30వ తేదీన ఎన్నికలు (పోలింగ్) జరుగనున్నాయి.

## అభివృద్ధి జరగాలంటే బిజెపిని గెలిపించాలి

**-చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం పిలుపు**



బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం సమక్షంలో బిజెపిలో చేరిన దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ శ్యామలయ్య

**చేవెళ్ల, నవంబర్ 15, ప్రభాతవార్త**

అభివృద్ధి జరుగాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం అన్నారు.బుదవారం చేవెళ్ల మండలం దేవునిఎర్రవల్లి, ఇబ్రహింపల్లి గ్రామాలల్లో కర్ణాటక ఎమ్మెల్యే చంద్రప్పతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.గోల్లపల్లి,దేవునిఎర్రవలల్లి గ్రామానికి చేందిన పలువురు బిజెపిలో చేరారు. దేవునిఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్యామలయ్యతో పాటు అనేక మంది బిజెపికి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్ధి కెఎస్ రత్నం మాట్లాడుతూ అభివృద్ధికి అమడ దూరంలో తెలంగాణ ఉందన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకంలేదని ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని ప్రజలు బిజెపి ప్రభుత్వం రావాలని కోరుతూ స్వచ్ఛందంగా బిజెపిలో చెరుతున్నారన్నారు. ప్రజల అందదండలతో బిజెపి చేవెళ్లలో విజయం సాధించడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా బిజెపి పార్టీ నిలుస్తుందన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంను అభివృద్ధి చేస్తామన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్దులు ఇద్దరు బేదిరింపులకు పాల్పడుతారన్నారు. నియోజవర్గంలోని సామాన్య ప్రజలను దోచుకుతిన్నారన్నారు. మహిళలు, యువకులు అలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో ఎం చేశారని మళ్లీ ఓట్లు అడుగేందుకు వస్తున్నారంటూ నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల బిజెపి అద్యక్షుడు పాండురంగారెడ్డి కార్యదర్శి అనంతరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**-మరొకరికి గాయాలు**

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త**

మజీద్‌పూర్-తుర్కపల్లి గ్రామాల మధ్య రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగ, మరొకరికి గాయాలు అయినట్లు జీనోమ్ వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ వైపున నుంచి తుర్కపల్లికి వెళ్లె రాజీవ్ రహదారిన బైక్ వెళ్తుండగ అదుపుతప్పి కిందపడిపోవటంతో ఓ వ్యక్తి మృతి చెందగ, మరొకరికి గాయాలు అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. జీనోమ్ వ్యాలీ పోలీసుల కథనంప్రకారం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ వైపున నుంచి తుర్కపల్లికి బైక్‌పై ఇద్దరు వెళ్తుండగ అటవీ అథితి గృహం సమీపంలోకి చేరుకోగానే బైక్ అదుపుతప్పి కింద పడిపోయినట్లు తెలిపారు. దీనిలో శామీర్‌పేట మండలం యాడారం గ్రామానికి చెందిన చిటుకుల శేఖర్‌రెడ్డి(45), మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడకు చెందిన వీరన్నగారి బాబు ఇరువురు బైక్‌పై వెళ్తున్నారు. బైక్ అదుపుతప్పి కింద పడిపోవటంతో యాడారంకు చెందిన చిటుకుల శేఖర్‌రెడ్డి (45) తలకు తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. జగ్గంగూడకు చెందిన వీరన్నగారి బాబుకు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. అయితే మృతిచెందిన శేఖర్‌రెడ్డి మెడిసిటీ హాస్పిటల్‌లో జాబ్ చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంగ హాస్పిటల్‌మార్చూరికి తరలించారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.